

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 18 -11-2024 | సంపుటి - 21 | సంచిక -211 | రూ : 4 | పేజీలు: 8




## లాభదాయక' అనర్హతపై కొత్త చట్టం!

- ఫ్లాగ్‌షిప్ పథకాల్లో సభ్యులుగా ఉన్నవారిపై వేటు పడదు
- బిల్లుపై ప్రజాభిప్రాయం కోరిన కేంద్ర న్యాయ శాఖ
- 1959 నాటి చట్టం రద్దుకు యోచన వర్తమాన కాల పరిస్థితులకు అనుగుణంగా నిర్వచనం

2లో

# 67.72 లక్షల ఇళ్లలో సర్వే పూర్తి

- 58.3 శాతం పూర్తయిన ఇంటింటి కుటుంబ సర్వే
- 87.1 శాతంతో మొదటి స్థానంలో ములుగు జిల్లా
- 38.3%తో చిట్ట చివరన గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇప్పటివరకు 58.3 శాతం పూర్తయింది.

ఈ నెల 6వ తేదీన సర్వే ప్రారంభం కాగా... తొలి మూడు రోజులు ఇళ్ల గుర్తింపు, స్టికర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరించి నమోదుచేసే ప్రక్రియ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,16,14,349 ఇళ్లను గుర్తించగా, ఆదివారం సాయంత్రానికి 67,72,246 ఇళ్లలో సర్వే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సర్వేలో 87,807 మంది ఎన్యుమరేటర్లు, 8,788 మంది పర్యవేక్షకులు పాల్గొంటున్నారు.

**సర్వేలో కీలకాంశాలు..**

సర్వేలో భాగంగా గుర్తించిన మొత్తం ఇళ్లు: 1,16,14,349. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 64,41,183, పట్టణ ప్రాంతంలో 51,73,166 ఇళ్లు ఉన్నాయి.

రాష్ట్రాన్ని 92,901 బ్లాకులుగా విభజించారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 52,493, పట్టణ ప్రాంతంలో 40,408 బ్లాకులున్నాయి.

సర్వేలో 87,807 మంది

తరువాయి 2లో



## గ్రూప్3 ప్రశాంతం ..

2లో



## పేదలనుఎక్కడకు వెళ్లగొడతారు?

- మూసీనిద్ర' కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట/మలక్‌పేట: దశాబ్దాల తరబడి మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తూ..కష్టపడి కట్టుకున్న ఇళ్లను ప్రభుత్వం కూలగొడితే తామంతా ఎక్కడకు వెళ్లాలి అనే ఆవేదనలో అక్కడి ప్రజలు ఉన్నారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంత ప్రజలపై కక్షపూరిత ధోరణి అవలంభిస్తుందని మండిపడ్డారు. వేలాదిమంది పేద ప్రజలను నిరాశ్రయులను చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులు చేపట్టాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ బాధితుల కోసం బీజేపీ చేపట్టిన మూసీనిద్ర కార్యక్రమంలో

తరువాయి 2లో



## చదువుల 'రుణ' రంగం!

- 2023 నాటికి దేశంలో విద్యా రుణాలు రూ.90 వేల కోట్లు
- విదేశీ విద్య అభ్యసించే విద్యార్థుల్లో అధిక శాతం రుణాలపైనే

2లో



# జిల్లాల స్థూల ఉత్పత్తిలో విశాఖ టాప్

- రెండో స్థానంలో ఎన్టీఆర్ జిల్లా
- మూడో స్థానంలో కృష్ణా
- చివరి స్థానంలో అల్లూరి
- డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వెల్లడి

అమరావతి: రాష్ట్రంలో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తిలో విశాఖపట్నం జిల్లా అగ్రస్థానాన్ని దక్కించుకుంది. రెండో స్థానంలో ఎన్టీఆర్ జిల్లా, మూడో స్థానంలో కృష్ణా జిల్లా నిలిచాయి. చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఉంది. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 13 నుంచి 26కు పెంచాక తొలిసారిగా జిల్లాలవారీ స్థూల ఉత్పత్తిని లెక్కించారు.

ఈ క్రమంలో 202223 ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుత ధరల ప్రకారం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తిని డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ తాజాగా వెల్లడించింది. మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో విశాఖపట్నం జిల్లా వాటా 9.15 శాతం

తరువాయి 2లో



# స్మార్ట్ కార్డు 'బట్వాడా' కష్టాలు

- నిలిచిపోయిన ఆర్సీ, లైసెన్స్ స్మార్ట్ కార్డుల సరఫరా
- చార్జీలు చెల్లించకపోవటంతో బట్వాడా నిలిపేసిన పోస్టల్ శాఖ
- ఆర్టీఏ కార్యాలయాల్లో పేరుకుపోయిన 2 లక్షల కార్డులు
- 15 నెలలుగా పోస్టల్ చార్జీలు చెల్లించని రవాణాశాఖ
- వాహనదారుల నుంచి చార్జీలు వసూలు చేసి సొంత ఖాతాలోకి
- తపాలా శాఖకు రూ.2 కోట్ల బకాయి ఉన్నట్లు సమాచారం
- కార్డులు రాక కష్టాలు పడుతున్న వాహనదారులు

2లో




# సైబర్ చోర్ టెకీస్



- సైబర్ నేరగాళ్లలో ఉన్నత విద్యావంతులే అధికం
- 45 శాతం మంది విద్యార్హత బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ
- నేరస్తుల్లో 30 ఏళ్ల లోపువారే 49 శాతం మంది
- వ్యాపారాల్లో ఉంటూ నేరాలు చేస్తున్నవారు 34 శాతం
- మూడు శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులు
- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో గణాంకాల్లో వెల్లడి
- ఆరు నెలల్లో 165 మందిని అరెస్టు చేసిన టీజీసీఎస్బీ

2లో

## హైపర్ సోనిక్ పరీక్ష సక్సెస్

- చరిత్రాత్మక ఘట్టం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: భారత సైనిక దళాల్లో మరో కీలక అస్త్రం చేరింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం దీవిలో దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయంతంగా పరీక్షించారు. గగనతల రక్షణ వ్యవస్థలకు చిక్కకుండా అత్యధిక వేగంతో దూసుకెళ్లి, శత్రువుల స్థావరాలను ధ్వంసం చేయడం ఈ క్షిపణి ప్రత్యేకత. ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా మిస్సైల్ కలిగి ఉన్న అతికొద్ది దేశాల జాబితాలో భారత్ చేరింది.

తరువాయి 2లో



## నటి కస్తూరికి 29 వరకు రిమాండ్

- కస్తూరిని పుళల్ జైలుకు తరలిస్తున్న పోలీసులు



2లో

## సైదాపూర్ చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయడం కోసం విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సొంత ఊరి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,మాసాయిపేట కాంగ్రెస్ నాయకులు కళ్లెం జాంగిర్, సైదాపూర్ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో గల మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం మెడి విజన్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ఎల్లయ్య, మీసాల సత్యనారాయణ, తిమ్మయ్య,మణికంఠ వైద్యులు డాక్టర్ ప్రేమ్, సంజయ్ ఆసుపత్రి సిబ్బంది రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

* **మాల మహానాడు మేడ్చల్ జిల్లా నాయకులు కత్తుల దుర్గయ్య**



ప్రజాస్ఫూర్తి, జగద్గిరిగుట్ట :డిసెంబర్ 1 న పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మేడ్చల్ జిల్లా నాయకులు కత్తుల దుర్గయ్య అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట లో సింహ గర్జన సభ కరపత్రాలను మాల మహానాడు నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల మధ్య ఐక్యత ను దెబ్బతీస్తూ పాలక వర్గాలు ఎస్సి రిజర్వేషన్ లను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు.దళిత ఐక్యత కోసం మాలలు మరో పోరాటం చేయాలని,కొన్ని రాజకీయ పార్టీ లు దళితుల్లో ఓక వర్గానికి మద్దతు ఇస్తూ మరో వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ని కొనసాగిస్తూ దళితులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు.. మాల, మాల దాసరి,మహర్ బ్యాగరి వంటి కులాలకు హైదరాబాద్ నగరం లో ఆత్మ గౌరవ భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దళితుల్లో విభజన ఆలోచనను మానుకొని దళిత సాధికారతకు కృషి చేసేలా రాజకీయ పార్టీలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..




**ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎస్బీహెచ్ రిటైర్డ్ ఉద్యోగులు..**

ప్రజా స్ఫూర్తి, నల్లగొండ : ఎస్బీహెచ్ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ అప్డేటేషన్ సమస్యలను పరిష్కరించాలని లీడ్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పీజే జేమ్స్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని చిన వెంకట్రెడ్డి ఫంక్షన్హాల్లో నిర్వహించిన ఎస్బీహెచ్ నల్లగొండ రి టైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పా ల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగు లు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు. 82 సంవత్సరాల సీనియ ర్ రిటైర్డ్ ఉద్యోగి పి. ముత్యాలును సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీజీఎంలు, మాజీ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో ప్రారంభమైన స్వర్ణాకృతి



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : హస్తకళలతో తయారు చేసిన ప్రతి 'స్వర్ణాకృతి' బంగారు ఆభరణంతో, అందంతో పాటు, వారసత్వాన్ని, గాంభీర్యాన్ని వేడుకగా జరుపుకుంటామని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద , అత్యంత విశ్వసనీయమైన బంగారు మరియు వజ్రాభరణాల రిటైల్ చెయిన్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఎంతో ప్రత్యేకమైన కొత్త సేకరణ 'స్వర్ణాకృతి'ని కూకట్ పల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆధునికతను ఆలింగనం చేసుకుంటూ సంప్రదాయాన్ని మెచ్చే మహిళలకు ఈ సేకరణ ఒక నివాళి. మా కస్టమర్లకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పట్ల ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడమే కాకుండా, నాణ్యత, పారదర్శకత , విలువకు సంబంధించిన మా వాగ్దానాన్ని 'స్వర్ణాకృతి' ప్రతిబింబిస్తుంది" అన్నారు మలబార్ ప్రామిస్‌లో భాగంగా, 'స్వర్ణాకృతి' సేకరణకు సైతం మలబార్ గోల్డ్ & డైమండ్స్ సిగ్నేచర్ కస్టమర్‌ఫస్ట్ పాలసీల మద్దతు లభిస్తుందన్నారు. ఫలితంగా ప్రతి కొనుగోలుకు నాణ్యత, పారదర్శకత , విలువ నిర్ధారించబడతాయన్నారు. సంపూర్ణ పారదర్శకతలో భాగంగా ప్రతి ఆభరణం వివరణాత్మకమైన బిల్లుతో , ధరల పట్టికతో అందించబడుతుందన్నారు. ఇందులో ఆభరణం యొక్క స్థూల బరువు, రాయి బరువు, నికర బరువు, రాళ్ల ఛార్జీలు , మేకింగ్ ఛార్జీలు పేర్కొనబడతాయన్నారు. ఈ స్పష్టత వలన కస్టమర్లలో విశ్వాసం పెంపొందించబడుతుందన్నారు. నమ్మకంగా తమకు కావలసిన ఆభరణాలను ఎంపిక చేసుకునే ముఖ్యమైన సమాచారంతో వారికి భరోసా లభిస్తుందన్నారు. మా కస్టమర్ సెంట్రిక్ పాలసీలో భాగంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని మలబార్ షోరూముల్లో ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, బంగారం , వజ్రాల మార్పిడిలో 100 శాతం విలువ కట్టడం, అన్ని బంగారు , వజ్రాభరణాలపై ఖచ్చితమైన బైబ్యాక్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి వజ్రం కఠినమైన 28 అంతర్గత నాణ్యత పరీక్షలు ఎదుర్కొని, పరీక్షించబడి, ధృవీకరించబడి ఐజీఐ -జీఐఎ ధృవీకరణతో లభిస్తుందన్నారు. దొంగతనం, అగ్నిమాపక , దోపిడీ కారణంగా జరిగే నష్టాల నుండి రక్షణకు గాను ఒక సంవత్సరం పాటు ఉచిత బీమాను అందిస్తుందన్నారు. తద్వారా కస్టమర్లకు అదనపు మనశ్శాంతి దొరుకుంతుందన్నారు. స్వచ్ఛతకు హామీ ఇచ్చే హాల్‌మార్క్ సర్టిఫికేషన్‌తో, 100 శాతం హెచ్యుఐడి అధీకృత బంగారాన్ని కస్టమర్లకు అందించడానికి మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. బాధ్యతాయుతమైన మూలాల నుండి మాత్రమే సేకరించిన బంగారంతో మాత్రమే ఆభరణాలు తయారు చెయ్యబడతాయన్నారు. తమ సరసమైన ధరల విధానానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ప్రతి ఆభరణానికి న్యాయమైన తరుగు ఛార్జీలను మాత్రమే నిర్ధారిస్తుందని, ఇందులో నాణ్యత , నైపుణ్యం ప్రతిబింబిస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని మలబార్ గోల్డ్ , డైమండ్స్ షోరూముల్లో 'స్వర్ణాకృతి' సేకరణలు అందుబాటులో ఉన్నాయన్నారు. . తాజా సమర్పణ యొక్క వారసత్వం, కళాత్మకత , శ్రేష్ఠత పట్ల మలబార్ యొక్క నిబద్ధతను తెలుసుకోడానికి, తమకు సమీపంలోని షోరూమును సందర్శించడానికి స్వాగతిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ లో అన్వేషించడానికి, అదనపు సమాచారం కోసం www.malabargoldanddiamonds.com సందర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ మేనేజ్మెంట్ బృందం, స్టోర్ హెడ్, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త హైపెర్ఫార్మెన్స్ టాబ్లెట్లు, ల్యాప్టాప్లతో లెనోవో కే11



హైదరాబాద్, ప్రజా స్ఫూర్తి : లెనోవో కే11 టాబ్లెట్ అప్ గ్రేడెడ్ వెర్షన్ లెనోవో ట్యాబ్ కే11 (ఎన్ హాన్స్ డ్ ఎడిషన్)ను భారత్లో విడుదల చేసింది. ఈ అత్యాధునిక వేరియంట్ సంస్థలు, నిపుణుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. లెనోవో ఇండియా డైరెక్టర్, కేటగిరీ హెడ్ ఆశిష్ సిక్కా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కె 11 (ఎన్హాన్స్ ఎడిషన్) టాబ్లెట్ నేటి సంస్థలు, నిపుణుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది, పనితీరు, మన్నిక, నిర్వహణ ఖచ్చితమైన మిశ్రమాన్ని అందిస్తుంది. దాని శక్తివంత మైన డిస్ప్లే, శక్తివంతమైన ప్రాసెసింగ్ ఈ టాబ్లెట్ ను ఒకే పరికరంలో బహుముఖ, సామర్థ్యాన్ని డిమాండ్ చేసే వ్యాపారాలు, ఉద్యోగులకు అనువైన ఎంపికగా చేస్తుంది. 11 అంగుళాల ఎల్ సీడీ డిస్ ప్లే, 400 నిట్స్ బ్రైట్ నెస్, 1920ఐ1200 రిజల్యూషన్తో అద్భుతమైన విజువల్స్ ను అందించారు. డాల్బీ అట్మాన్ తో మెరుగు పరచబడిన క్వాడ్ స్పీకర్లు ఇమ్మర్సివ్ సౌండ్ ను అందిస్తాయి. మల్టీమీడియ వ్యాపార ఉపయోగానికి అనువైనవి. మీడియాటెక్ హీలియో జీ88 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ (1 టీబీ వరకు పెంచుకోవచ్చు) వంటి ప్రత్యేకతలున్నాయి. కేవలం 496 గ్రాముల బరువు, 7.15 ఎంఎం సన్నగా ఉండటం, వైఫై, బ్లూటూత్ 5.1, ఎల్టీఈ, ఫాస్ట్ ఛార్జింగ్ 7040 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ప్రత్యేకతలున్నాయి. లెనోవో ట్యాబ్ కె 11 (మెరుగైన ఎడిషన్) లూనా గ్రే కలర్లో రూ.22,999 ప్రారంభ ధరతో లభిస్తుంది. లెనోవా డాట్ కామ్ లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉందని పేర్కొంది. లెనోవో తన బలమైన పోర్ట్ఫోలియోకు అదనంగా, థింక్బుక్ 13 ఎక్స్ జి 4 ను భారతదేశం లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది డైనమిక్ ప్రొఫెషనల్స్ డిమాండ్లను తీర్చడంలో మరో అడుగును సూచిస్తుంది. థింక్ బుక్ 13ఎక్స్ జి4 పవర్ పోర్టబిలిటీ కోసం రూపొందించబడింది. కేవలం 1160 గ్రాములు, 12.9 మిమీ సన్నగా, ఇది పోర్టబుల్ ఇంకా శక్తివంతమైనది. కంటి సౌకర్యం కోసం టియువి రైన్లాండ్‌సర్టిఫైడ్ లో బ్లూ లైట్తో 13.5అంగుళాల 3:2 డిస్ప్లే ను కలిగి ఉంది. 810 హెచ్ గ్రేడ్ టెస్ట్ ఓర్పు 60 సిసి స్పిల్‌రెసిస్టెంట్ కీబోర్డ్ తో నమ్మదగినదిగా రూపొందించబడింది. థింక్ బుక్ 13ఎక్స్ జి4 ఒక సంవత్సరం బేస్ వారంటీతో మద్దతు ఇస్తుంది, ఇది స్టైల్, పనితీరు, భద్రత యొక్క మిశ్రమాన్ని కోరుకునే కార్పొరేట్ ఉద్యోగులకుఅనువైన ఎంపిక. ప్రీమియం పనితీరు, పోర్టబిలిటీ కోరుకునే వినియోగదారులకు థింక్బుక్ 13 ఎక్స్ 24 రూ .1,14,990 నుండి ప్రారంభమయ్యే లెనోవో డాట్ కం లో లభిస్తుంది.

## దిశ కమిటీ, రైల్వే కమిటీ సభ్యుల నియామకం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యులుగా ఏ ఆనంద్ రావు, వి స్వప్న, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి నియామకం జరిగిన సందర్భంగా ఆదివారం కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించే దిశా కమిటీలో సభ్యులుగా వందనపు స్వప్న, అందెల ఆనంద్ రావు, జిల్లాలో రైల్వే అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేసే కమిటీలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి స్థానం దక్కింది. ఖమ్మం ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి కృషి వల్ల తమను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నియమించి ఈ మేరకు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కమిటీ చైర్మన్ ఎంపి ఆధ్వర్యంలో పనిచేస్తుందని జిల్లాలో కేంద్ర పథకాల అమలుకు తన వంతు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈజీఎస్, ఎన్ఆర్ఎల్ఎం, పీఎంజీఎస్వై, దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన జాతీయ సామాజిక భద్రత పథకం, పీఎం ఆవాస్‌యోజన, పీఎంఏవైగ్రామీణ్, స్వచ్ఛభారత్‌మిషన్ (అర్బన్), స్వచ్ఛభారత్ మిషన్‌గ్రామీణ్, ఎన్ఆర్‌డీడబ్ల్యుపీ, పీఎంకేఎస్వై, డిజిటల్ ఇండియా భూమి రికార్డుల కంప్యూటరీకరణ (ఎన్ఎల్ఆర్ఎంపీ) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, డీడీయూజీజేవై ఐపీడీఎస్, ఎన్ఆర్‌యూఎం, అమృత్, ఉదయ్, ఎన్‌హెచ్ఎం, సర్వశిక్షఅభియాన్, ఐసీడీఎస్, పీఎంయువై, జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్టు, ప్రధానమంత్రి కౌశల్ వికాస్‌యోజన, తదితర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పలు పథకాలు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్నాయని వీటి నుంచి జిల్లాకు ఎక్కువ నిధుల కేటాయింపు చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తామన్నారు. తమను గుర్తించి తమపై నమ్మకంతో ఈ పదవులు దక్కేలా చేసిన ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పార్టీలో కష్టపడే ప్రతీ నాయకుడు, కార్యాకర్తలకు గుర్తింపు ఉంటుంది

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతీ నాయకుడు, కార్యాకర్తకు పార్టీ అధిష్టానం గుర్తింపు ఇస్తుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు .మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పటేల్ కుంట పార్క్ లో కార్తీక మాసం పూజలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కార్తీక మాసం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ లో వాకర్స్ అసోసియేషన్, శ్రీ విజయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ , ఆర్ట్ అండ్ బార్, వివేకానంద నగర్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పటేల్ కుంట పార్క్ లో పూజా కార్యక్రమం , వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బత్యం బాలరాజు



రాజపేట, (ప్రజాస్ఫూర్తి ) : యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రఘునాథపురం మాజీ ఉపసర్పంచ్ బత్యం బాలరాజు నియమితులైనట్లు రాజాపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులి చంద్రమౌళి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు చెబుతూ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలోని ముదిరాజ్ సోదరుల అభ్యున్నతికి పాటుపడతామని అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ ,కుల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

*** కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



తలకొండపల్లి , ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన డి సుధీర్ రెడ్డి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.75,000 ల చెక్కును ఆదివారం ఆయన పాల్గొని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ రెడ్డి ,అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కార్యసిద్ధి గణపతిని కొలవడం తో పనులలో విజయం చేకూరుతుంది

*** ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కార్యసిద్ధి గణపతిని కొలవడం ద్వారా చేపట్టిన పనులలో విజయం చేకూరుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి దేవి హోమ్స్ నందు నూతనంగా నిర్మించిన కార్యసిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి ఆరాధనతో కార్యసిద్ధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జిహెచ్ఎంసి కి చెందిన నాయకులు, స్థానిక నాయకులు, దేవి హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు సందీప్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, రాజ్ కుమార్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై వినూత్న ఆలోచన

*** వాహనదారులు పాటిస్తారా మరి..?**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మద్యం మత్తులో ఉన్న నేటి యువత చేతికి వాహనం దొరికిందంటే చాలు.. మితిమీరిన వేగంతో అడ్డదిడ్డంగా వెళ్తూ వారి ప్రాణాలతో పాటు పక్కవారి ప్రాణాలను హరిస్తున్నారు. వారిలో మార్పు తీసుకొచ్చేందుకు పోలీస్ శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించడం లేదు. అందుకు సామాన్య ప్రజలు కూడా నడుం బిగించాలని పోలీసులు ఎన్నో సార్లు సూచించారు. దీన్ని ఆదర్శంగా తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన సింగరేణి మాజీ ఉద్యోగి బిర్రు నరసింహారావు యువతలో మార్పు తెచ్చేందుకు ఒక చక్కటి ఆలోచనతో ముందుకొచ్చారు. తన వాహనం నెంబర్ ప్లేట్ పై 90 తాగకు, 90 వెల్లకు, 108 ఎక్కకు అని రాయించి యువతలో అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దృశ్యాలను ప్రజాస్ఫూర్తి కెమెరా క్లిక్ మనిపించింది.. యువత ఈ కొటేషన్ చదువుకో.. నీ ప్రాణాలు నువ్వు రక్షించు కో... అందరినీ ఆలోచింప జేస్తోంది. ఈ కొటేషన్ చూసైనా యువత మేలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వనభోజనాలు ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొందిస్తాయి

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి ) : వనభోజనాలు కుల బాంధవులలో ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ కమాన్ వద్ద నిర్వహించిన 17వ కాపు కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసికి చెందిన కార్పొరేటర్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

**వాసవి కన్యకా పరమేశ్వరి సంఘం ఆధ్వర్యంలో ....**

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ బంగారం మైసమ్మ దేవాలయం వద్ద వాసవి కన్యకా పరమేశ్వరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వన భోజనాలు ఆధ్యాత్మికత, స్నేహ భావానికి, సమైక్యత కు చిహ్నమని అన్నారు. కుల బాంధవులంతా ఒక దగ్గర చేరి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఐకమత్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కుల బాంధవులు క్రిష్ణ మూర్తి, విశ్వనాథన్, పవన్, శ్రీకర్, మహేష్,శ్రవణ్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.







*** చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో.....**

శెట్టిబలిజల అభివృద్ధి కోసం తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో చింతల్ శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కుల రాష్ట్ర నాయకులు కెవి రావు, డివివి సత్యనారాయణ, గుబ్బాల లక్ష్మీనారాయణ, కుల బాంధవులు జి.మీరా కుమార్, సిహెచ్. వెంకటేశ్వరరావు, శీలం శ్రీనివాసరావు, చిత్తూరి రామకృష్ణ, ఎం.నాగరాజు, వి. నాగరాజు, కె. దుర్గాప్రసాద్, ఎస్. ప్రకాష్ రావు, భవాని శంకర్, జి. నాగబాబు, బి. శ్రీను, బి.వాసు, డి. వెంకటేశ్వరరావు, కెఎస్ఎన్. మూర్తి, పి. నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

*** కార్తీక వనభోజనాలు ఐక్యతకు ప్రతీక : ఎమ్మెల్యే**

కార్తీక వనభోజనాలు ఐక్యతకు ప్రతీక అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో వీఎమ్ఆర్ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కాపు కులస్తుల అభివృద్ధికి తాను శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# తొండ గ్రామాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

*** అఖిల పక్ష పార్టీ లు డిమాండ్**

తిరుమలగిరి, ప్రజాస్ఫూర్తి : తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని అఖిల పక్ష పార్టీ లు డిమాండ్ చేశాయి.ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై అఖిల పక్ష నాయకులు పలువురు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చి అభివృద్ధిని అడ్డుకోవద్దని గ్రామంలో వేల మంది ప్రజలు ఉపాధి కులి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, మున్సిపాలిటీలో విలీనం చేసినట్లైతే ఉపాధి పోయి పస్తులుండే ప్రమాదం ఉందని ఈ నిర్ణయాన్ని ఉప సంహరించుకుని గ్రామ ప్రజల జీవనోపాధిని కాపాడలన్నారు.ఈ



కార్యక్రమంలో గ్రామ అభ్యుదయ కమిటీ అధ్యక్షుడు నీరటి ప్రవీణ్ కుమార్, భిక్షపతి, కృష్ణ, సాయికుమార్, రమేష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లంల నాగరాజు,వేల్పుల వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య, నీరటి నవీన్, భూతం రవి, ఉమేష్, సైదులు,శ్రీకాంత్ సీ పి ఎం కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య,వెంకటయ్య, సోమయ్య, బీజేపీ నాయకులు వేల్పుల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం లోని ఎస్సార్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సింగరేణి మహిళా డిగ్రీ కాలేజ్, సుజాతనగర్ మండలంలోని వేపులగడ్డ అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్3 పరీక్షా డి ఏ వి మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ కాలనీ కేటీపీఎస్ లో ఆదివారం జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన చెప్పారు.అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు గ్రూప్3 పరీక్షా సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులు , సిబ్బందికి పలు సూచనలు





చేశారు. గ్రూప్ 3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ అధికారితో విద్యార్థుల హాజరు శాతం తెలుసుకున్నారు.



# టీవిఆర్ హై స్కూల్ లో కనుల పండుగగా ముగిసిన బాలల దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీలో గల టీవిఆర్ హై స్కూల్ లో బాలల దినోత్సవ ముగింపు కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. అకాడమిక్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన లిటరరీ, స్పోర్ట్స్ మీట్ లలో 1 వ తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. టీవిఆర్ గ్రూప్ ఆఫ్ 7 స్కూల్స్ నుండి మొత్తం 1680 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు వీరిలో 480 అటల పోటీలలో, 240 ఎలక్యూషన్, టెల్లింగ్ స్టోరీ, ప్రాజెక్ట్ బేసిడ్ లెర్న్ డ్రాయింగ్ కాంపిటీషన్ లలో విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ, తృతీయ , బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెంచాలా శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం ఆయనతో పాటు టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ.కోటిరెడ్డి లు విజేతలకు బహుమతులను అందజేశారు. హూ ఇస్ ద పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆనందా హేలిలో మునిగి వారి కరతాల ధ్వనులతో క్యాంపస్ దద్దరిల్లింది . పాటల పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను , ఇంచార్జ్ ఉపాధ్యాయులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ హైస్కూల్ చింతల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి,టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రేయోభిలాషి బాచుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

## మామ్నూర్ ఎయిర్పోర్ట్.. భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

వరంగల్ వాసుల కల నెరవేరబోతోంది. త్వరలోనే మామ్నూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని సమాచారం. ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ప్రభుత్వ ఉత్తర్వు (జీఓ) నంబర్ 43 ద్వారా ప్రతిపాదించిన మేరకు వరంగల్‌లోని మమ్నూర్ ఎయిర్పోర్ట్ విస్తరణ కోసం 253 ఎకరాల భూమిని సేకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం రూ.205 కోట్లు మంజూరు చేసింది.

# టీవిఆర్ హై స్కూల్ లో కనుల పండుగగా ముగిసిన బాలల దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీలో గల టీవిఆర్ హై స్కూల్ లో బాలల దినోత్సవ ముగింపు కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. అకాడమిక్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన లిటరరీ, స్పోర్ట్స్ మీట్ లలో 1 వ తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. టీవిఆర్ గ్రూప్ ఆఫ్ 7 స్కూల్స్ నుండి మొత్తం 1680 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు వీరిలో 480 అటల పోటీలలో, 240 ఎలక్యూషన్, టెల్లింగ్ స్టోరీ, ప్రాజెక్ట్ బేసిడ్ లెర్న్ డ్రాయింగ్ కాంపిటీషన్ లలో విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ, తృతీయ , బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెంచాలా శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం ఆయనతో పాటు టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ.కోటిరెడ్డి లు విజేతలకు బహుమతులను అందజేశారు. హూ ఇస్ ద పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆనందా హేలిలో మునిగి వారి కరతాల ధ్వనులతో క్యాంపస్ దద్దరిల్లింది . పాటల పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను , ఇంచార్జ్ ఉపాధ్యాయులందరినీ



అభినందించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ హైస్కూల్ చింతల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి,టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రేయోభిలాషి బాచుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు

# ఆప్ కు బిగ్ షాక్..

- ఢిల్లీ రవాణాశాఖ మంత్రి కైలాశ్ గెహ్లోత్ రిజైన్
- ఆమ్ ఆద్మీ పార్టీ హామీ అమలు చేయలేకపోయిందని ఆరోపణ
- అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీకి దెబ్బ

**నేషనల్ బ్యూరో:** ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న ఢిల్లీ ప్రభుత్వంతో కుదుపు చోటు చేసుకున్నది. ఢిల్లీ రవాణాశాఖ మంత్రి కైలాశ్ గెహ్లోత్ పార్టీకి రిజైన్ చేశారు. ఆప్ ప్రభుత్వం హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోతున్నదని ఆరోపించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కేజ్రీవాల్ కు లేఖ పంపారు. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి వాగ్దానాలు చేస్తోందని.. రాష్ట్రంలో పార్టీ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందని



కైలాష్ గహ్లోత్ ఈ లేఖలో ఆరోపించారు. దిల్లీ ప్రజలకు సేవ చేయాలని నిబద్ధతతో ఏర్పడిన ఆప్ ఆశయాలను ఆ పార్టీ నేతల రాజకీయ ఆశయాలు అధిగమించాయని మండిపడ్డారు.

# కాళేశ్వరంతో సంబంధం లేకుండా వరి దిగుబడి పెరిగింది

## బీఆర్ఎస్ ప్రచారం తప్పని రుజువైంది

## తెలంగాణ రైతు దేశానికే ఆదర్శం

## సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్



**తెలంగాణ బ్యూరో:**

కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్రంలో వరి దిగుబడి పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే వరి దిగుబడి పెరిగిందని తప్పుడు ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అన్నదాత శ్రమ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అత్యధిక దిగుబడి ఘనత సాధించేందుకు కారణమైన ప్రతి రైతుకు రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# మిస్ యూనివర్స్ గా డెన్మార్క్ భామ

## విక్టోరియా కెజార్ హెల్విగ్ కు కిరీటం

## భారత్ తరఫున రియా సింఘా ప్రాతినిధ్యం

## టాప్ 5లోనూ దక్కని చోటు



**నేషనల్ బ్యూరో:** మిస్ యూనివర్స్‌గా డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ కిరీటం దక్కించుకున్నారు. మెక్సికో వేదికగా జరిగిన ఈ పోటీల్లో మొత్తం 125 మంది పోటీ పడ్డారు. కాగా 21 ఏళ్ల విక్టోరియా కెజార్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా, మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్‌ట్రాన్ మొదటి, రెండో రన్నరప్‌లుగా నిలిచారు. షెన్నిస్ పలాసియోస్ (మిస్ యూనివర్స్ 2023) విజేతకు కిరీటాన్ని అందజేశారు. ఈ పోటీల్లో భారత్ తరపున రియా సింఘా పాల్గొన్నారు. టాప్ 5లోనూ ఆమె నిలవలేకపోయారు. విశ్వ సుందరి కిరీటాన్ని అందుకున్న తొలి డెన్మార్క్ భామ విక్టోరియానే కావడం గమనార్హం.

# తెలంగాణకు కాంగ్రెస్ తరతరాలా దరిద్రం

## రాహుల్.. కొడంగల్ రైతుల కన్నీళ్లు పట్టవా?

## భూ సేకరణకు వ్యతిరేకంగా స్పీచులు ఇస్తారు

## తెలంగాణలో నిర్వాసితుల కష్టాలు పట్టవా?

## అంబానీతో మీ పోరాటం అంతా బూటకమేనా?

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణ నిర్వాసితుల కన్నీళ్లు పట్టవా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా భూ నిర్వాసితుల విషయంలో ఫైట్ చేస్తున్న రాహుల్.. తెలంగాణ విషయంలో మాత్రం ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని నిలదీశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లకు చెందిన భూ నిర్వాసితులు ఇన్ని రోజులుగా ఫైట్ చేస్తుంటే రాహుల్ కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఆదానీతో రాహుల్ గాంధీ లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో రేవంత్ ఆయన తో సన్నిహితంగా ఉంటే.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కొట్లాడుతుండటం విచిత్రంగా ఉందన్నారు. అసలు తెలంగాణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమేనా? అన్న డౌట్ కూడా తమకు వస్తుందన్నారు. మీరు భూ సేకరణ వ్యతిరేక స్వరం వినిపిస్తే ఏం లాభమని ప్రశ్నించారు. అదానీఅంబానీలపై విరుచుకుపడితే ఏం లాభమని నిలదీశారు. దేశవ్యాప్తంగా భూ సేకరణపై మీ రణ గర్జన తెలంగాణలో భూ సేకరణను ఎందుకు అడ్డుకోలేకపోయిందని కేటీఆర్ నిలదీశారు. కొడంగల్ రైతుల కన్నీటికి ఎందుకు కారణభూతమైందని ప్రశ్నించారు. అదానీ అంబానీలపై మీ జంగ్.. రామన్నపేటలో అదానీ ఫ్యాక్టరీకి ద్వారాలు ఎందుకు తెరిచిందని అడిగారు. తెలంగాణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే కదా.. ఎందుకు అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. నేను కొట్టినట్లు చేస్తా... నువ్వు ఏడ్చినట్లు చేయి అనే ఒప్పందమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తిగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే రాష్ట్ర పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో పాలన అనేది ఒకటి ఉంటే కదా..? ఇంతకంటే దిక్కుమాలిన ప్రకటన ఇంకోటి ఉంటదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రూప్ 3 పరీక్షలు ప్రారంభం

## ఆలస్యంగా వచ్చినోళ్లకు నో పర్మిషన్

**తెలంగాణ బ్యూరో:** తెలంగాణ వ్యాప్తంగా నేడు గ్రూప్ 3 పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో గ్రూప్ 3 సెంటర్ల వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. 1,365 పోస్టులకు (గ్రూప్3 ) సర్వీసుల పోస్టుల భర్తీకి రాతపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్2 ఉంటుంది. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్3 పరీక్ష నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ తెలిపింది. గ్రూప్3 పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 5.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

**ఊరుకో నాన్న... ఊరడించ నేనున్నా..!**

భార్య గ్రూప్ 3 పరీక్ష రాస్తుంటే పాపను ఊరడిస్తున్న ఓ నాన్న



పరీక్ష ప్రారంభానికి ముందు కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.



# నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**తెలంగాణ బ్యూరో:** నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. మెడికల్ కాలేజీలో చదువుతున్న కేరళ విద్యార్థులను మద్యం మత్తులో సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. తాము చెప్పిన పనులు చేయాలంటూ వేధించి ర్యాగింగ్ కు పాల్పడ్డారని కాలేజీ ప్రిన్సిపల్ కు బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు వైద్య విద్యార్థులను,



ఒక జూనియర్ డాక్టర్‌ను సస్పెండ్ చేసినట్టు కాలేజీ వర్గాలు తెలిపాయి.

# గురుకుల విద్యార్థుల చావులు ప్రభుత్వ హత్యలే..!

- ఆత్మహత్యలతో మరణమృదంగం
- మొద్దు నిద్ర వీడని ప్రభుత్వం
- మాజీ మంత్రి హరీశ్ రావు



**తెలంగాణ బ్యూరో:** గురుకుల విద్యార్థుల చావులు ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆత్మహత్యలతో గురుకుల పాఠశాలల్లో మరణమృదంగం మోగుతుంటే సర్కారు ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదని

# పేదల ఇండ్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

**మూసీ బాధితుల మీద ఎందుకింత పగబట్టారు?**

- తులసీ రాంనగర్ లో దుర్గంధమే రావడం లేదు
- డ్రైనేజీ సంగతి తేల్చకుండా సుందరీకరణ ఎలా సాధ్యం?
- డీపీఆర్ ఎప్పటికి పూర్తి చేస్తారు?
- లక్షా యాభైవేల కోట్లు ఎక్కడినుంచి తెస్తారు?
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి .. తులసీరాంనగర్ లో బస

**తెలంగాణ బ్యూరో :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఇండ్లతో రియల్ ఎస్టేట్ చేయాలని భావిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం రాత్రి ఆయన మూసీ పరిధిలోని తులసీరాంనగర్ లో బస చేశారు. అనంతరం ఆదివారం మీడియాతో మాట్లాడారు. తాను శనివారం రాత్రి ఇక్కడే బస చేశానని.. అసలు దుర్గంధమే రావడం లేదని చెప్పారు. డ్రైనేజీ విషయం తేల్చకుండా మూసీ ప్రాజెక్టు ఎలా నిర్మిస్తారంటూ ప్రశ్నించారు. ఇళ్లు కూల్చివేస్తారనే భయంతో ఒక్క తులసీ రాం నగర్ లో గుండెపోటుతో 9 నుంచి 10 మంది చనిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లు మూసీ ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటే వేలాది ఇండ్లు కూల్చేయాల్సి వస్తుందన్నారు. కోటిమంది



డ్రైనేజీ నీళ్లు.. మూసీలో వెళ్తుంది.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం ముందుగా చేయాల్సిన పని కాలుష్య జలాలు మూసీలో కలవకుండా చేయాలన్నారు. డ్రైనేజీ సంగతి తేల్చకుండా ఇల్లు కూల్చడం ద్వారా ప్రాజెక్టు ఎలా చేపడతారు ? అని ప్రశ్నించారు.

# ఢిల్లీకి చేరుకున్న లగచర్ల బాధితులు

## రేపు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు

**తెలంగాణ బ్యూరో:** వికారాబాద్ జిల్లా లగచర్ల బాధితులు ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటికే తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు రేపు ఢిల్లీలో మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసే చాన్స్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అరాచక కాండపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు.. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆదివారం ఉదయం వారు ఢిల్లీ వెళ్లారు. కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్, ఆయన సోదరుడి అరాచకాలను మానవ హక్కుల కమిషన్ కు వివరించనున్నారు.





# 30 దాటిందా?
# ఈ ఆరోగ్యసూత్రాలు పాటించండి



**30 ఏళ్ల వయసు పడిన తర్వాత అధిక శాతం మంది పురుషులకు బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగం, కుటుంబం, పిల్లలు ఇలా పూర్తిగా బిజీ అయిపోతారు. తీరిక లేకుండా కాలం గడిచిపోతూ ఉంటుంది. ఈ క్రమంలో ఆ వయసు తర్వాత చాలా మంది తమ శరీరం గురించి పెద్దగా పట్టించుకోరు. పెద్దగా జాగ్రత్తలు తీసుకోరు. అయితే, 30 ఏళ్ల వయసు తర్వాత పురుషుల తప్పకుండా కొన్ని విషయాలపై దృష్టి పెట్టాలి. అలా అయితేనే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే రిస్క్ తగ్గుతుంది. అలా 30 ఏళ్ల తర్వాత పురుషులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు ఏవో ఇక్కడ తెలుసుకోండి.**

### గుండెపై ప్రత్యేక శ్రద్ధ

30 ఏళ్ల వయసు దాటిన తర్వాత పురుషులు గుండె ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎందుకంటే ఆ తర్వాతే గుండె వ్యాధుల రిస్క్ పెరుగుతుంది. బ్లడ్ ప్రెజర్, కొలెస్ట్రాల్ పెరగడం లాంటి సమస్యలు గుండెను దెబ్బతీస్తాయి. అందుకే ముందుగా అవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పోషకాలు ఉండే ఆహారంతో పాటు వ్యాయామాలు చేయాలి. తరచూ బీపీ, కొలెస్ట్రాల్ చెక్ చేసుకుంటూ ఉండాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే స్పందించి.. దాన్ని పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలి. ఆరోగ్యం విషయంలో అసలు నిర్లక్ష్యం చేయకూడదు.

### మానసిక ఆరోగ్యం

బాధ్యతలు పెరగడంతో 30 ఏళ్ల తర్వాత చాలా మంది పురుషులు ఒత్తిడికి గురవుతుంటారు. కొందరికి ఆందోళన ఉంటుంది. అయితే, ఈ వయసు తర్వాత మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం. అన్ని విధాల ఆరోగ్యంగా ఉండేందుకు ఇది కీలకం. అందుకే ధ్యానం, యోగా, బ్రీత్ ఎక్సర్‌సైజ్‌ల్లాంటివి ప్రతీ రోజు చేయాలి. ఒత్తిడి లేకుండా జీవనం సాగించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

### రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు

30 ఏళ్లు దాటిన పురుషులు రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు ఇవి ఉపయోగపడతాయి. బ్లడ్ ప్రెజర్, కొలెస్ట్రాల్ లెవెల్స్, గుండె ఇలా అవసరమైన హెల్త్ చెకప్స్ చేయించుకోవాలి.

### పొట్ట రాకుండా..

చాలా మంది పురుషుల్లో 30 ఏళ్ల తర్వాత వచ్చే సమస్య ఊబకాయం. ఇది చాలా సమస్యలకు దారి తీస్తుంది. బరువు పెరిగి ఊబకాయం వస్తే డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది. కొలెస్ట్రాల్ అధికమై గుండెకు ముప్పు ఏర్పడుతుంది. అందుకే పొట్ట పెరగకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత బిజీగా ఉన్నా ఉదయాన్నే వ్యాయామం చేయాలి. ఓ సరైన డైట్ పాటించాలి. ప్రోటీన్, ఫైబర్ ఉండే ఆహారాలు తినాలి. కాయధాన్యాలు, నట్స్, విత్తనాలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. మొత్తంగా బరువు పెరిగి పొట్టరాకుండా 30 ఏళ్లు దాటిన పురుషులు దృష్టి సారించాలి.

### ఎముకలు, కండరాల దృఢత్వంపై..

వయసు పెరిగే కొద్ది ఎముకల దృఢత్వం, కండలు తగ్గిపోతూ ఉంటాయి. ముఖ్యంగా 30 ఏళ్ల వయసు తర్వాత చాలా మంది బిజీగా ఉండి ఎక్సర్‌సైజ్‌లు మానేయడం, శారీరక శ్రమ తగ్గించేయటంతో ఇలా జరుగుతూ ఉంటుంది. మరికొందరు పోషకాలు సరిగా తీసుకోకపోవడం కూడా కారణంగా ఉంటుంది. 30 ఏళ్లు దాటిన తర్వాత కండలు బాగా ఉండాలంటే వెయిట్ లిఫ్టింగ్, రెసిస్టెంట్ వ్యాయామాలతో పాటు వివిధ రకాల ఎక్సర్‌సైజ్‌లు చేయాలి. ప్రతీ రోజు సాధారణ వ్యాయమాలు చేసినా.. వారంలో కనీసం మూడు రోజులైన ఈ ఎక్సర్‌సైజ్‌లు చేయాలి. వీటి వల్ల ఎముకల దృఢత్వం కూడా మెరుగ్గా ఉంటుంది. ప్రోటీన్లు, విటమిన్ డీ, కాల్షియం, ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి.





# ఎగ్ 65 .. ఇలా తయారుచేసుకోండి..!

సామాన్యులకు తక్కువ ధరకే లభించే పోషకాహారం గుడ్డు. దీనిలో ప్రోటీన్ శాతం ఎక్కువ. అయితే కోడిగుడ్డును ఉడికించుకొని.. ఆమ్లెట్ చేసుకొని, కర్రీ చేసుకొని మాత్రమే కాకుండా వివిధ రకాలుగా వంట చేసుకోవచ్చు. ఇందులో ఎగ్ 65 కూడా ఒకటి. దక్షిణ భారత ఆహార ప్రియులకు ఇష్టమైన ఫుడ్ లో ఎగ్ 65 కూడా ఒకటి. తమిళనాడులో మొదట ఈ ఎగ్ 65 తయారీ ప్రారంభమైనప్పటికీ క్రమంగా మిగతా ప్రాంతాల్లో కూడా స్ట్రీట్ ఫుడ్ లలో ఎక్కువగా వినియోగించే ఆహారంగా మారిపోయింది.మన తెలుగు ప్రజలు అయితే ఎగ్ 65 అంటే లొట్టలేసుకొని తింటారు. అయితే ఎంతో రుచికరమైన ఎగ్ 65ని మీ ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. దీన్ని తయారు చేయడం ఎలాగో ఇప్పుడు చూద్దాం.

### ఎగ్ 65 తయారీకి కావాల్సినవి

గుడ్లు మీ అవసరానికి తగినన్ని
మైదా పిండి 2 టేబుల్ స్పూన్లు
మొక్కజొన్న పిండి 4 టేబుల్ స్పూన్లు
కారం పొడి 4 టేబుల్ స్పూన్లు
గరం మసాలా 1/2 టేబుల్ స్పూన్
జీలకర్ర పొడి 1 టేబుల్ స్పూన్
అల్లం వెల్లుల్లి పేస్ట్ 1 టేబుల్ స్పూన్
నూనె కావలసినంత
ఉప్పు తగినంత

### ఎగ్ 65 తయారీ విధానం

ముందుగా గుడ్లను నీటిలో సరిగ్గా ఉడకబెట్టాలి. తర్వాత గుడ్డు పెంకును తొలగించండి. తర్వాత ఒక గిన్నెలో మైదా పిండి, మొక్కజొన్న పిండి, కారం పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు వేయాలి. తర్వాత అందులో నీరు కలపండి. క్రమంగా దాని పరిమాణాన్ని పెంచండి.. తద్వారా మీరు పేస్ట్ చేయడానికి బాగా కలపవచ్చు. ఇప్పుడు ఉడికించిన గుడ్డును చిన్న ముక్కలుగా తరిగి పిండిలో కలపండి. ఇప్పుడు పిండిని వేసి బాగా కదిలించండి.. తద్వారా మసాలాలు ప్రతి వైపు సమానంగా ఉంటాయి. ఇప్పుడు పేస్ట్ పూతతో గుడ్లు సిద్ధం చేసిన తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి నూనె పోయాలి. మీడియం మంట మీద మూడు నిమిషాలు వేయించాలి. గుడ్డు 65 బాగా వేగిన తర్వాత నూనెలోంచి తీసి ప్లేట్‌లోకి మార్చుకుని గ్రీన్ చట్నీతో తింటే ఆ రుచికి ఆహా అనాల్సిందే.





# ఈ లక్షణాలు మీలో ఉన్నాయా?
# అయితే డిప్రెషన్ కు గురైనట్టే..!

ప్రపంచవ్యాప్తంగా వివాహ వ్యవస్థ గురించి ఎన్నో రకాల అధ్యయనాలు జరుగుతున్నాయి. మకావు పాలిటెక్నిక్ యూనివర్శిటీలో దాదాపు 100,000 మందిపై ఇటీవల జరిపిన ఒక అధ్యయనంలో ఒక షాకింగ్ విషయం తెలిసింది. పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా జీవించేవారికి డిప్రెషన్ వచ్చే అవకాశం 80 శాతం ఎక్కువగా ఉందని వెల్లడైంది. ఈ అధ్యయనంలో అమెరికా, బ్రిటన్, ఐర్లాండ్, మెక్సికో, దక్షిణ కొరియా, చైనా, ఇండోనేషియా దేశాలకు చెందిన వారు పాల్గొన్నారు. 18 ఏళ్లు పైబడిన అవివాహితులను ఈ అధ్యయనంలో భాగం చేశారు. అధ్యయనంలో భాగంగా పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా జీవించే వారిలో 80 శాతం మంది ఒత్తిడి లేదా డిప్రెషన్తో బాధపడుతున్నారని తెలిసింది. అదే పెళ్లయిన వారిలో డిప్రెషన్ బారిన పడేవారి శాతం 40గా ఉన్నట్టు అధ్యయనం వెల్లడించింది. విడాకులు తీసుకున్న వారిలో లేదా జీవిత భాగస్వామి నుంచి విడిపోయిన వారిలో కూడా అనేక రకాల మానసిక సమస్యలు కనిపించాయి. ఈ అధ్యయనంలో పాల్గొన్న నిపుణులు చాలా మంది వివాహితులకు మద్దతిచ్చే వారు అధికంగా ఉంటారని చెబుతున్నారు. అంతే కాదు వారు ఆర్థికంగా కూడా బలంగా ఉంటారు. అందుకే వారికి మానసిక సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఉన్నత విద్యావంతులైన అవివాహిత పురుషులు కూడా మానసిక అభద్రతతో బాధపడుతున్నారని అధ్యయనం వెల్లడించింది. ఈ అధ్యయనంలో పాల్గొన్న మనస్తత్వవేత్త డాక్టర్ బెల్లా డి పాలో మాట్లాడుతూ వివాహం ఒక పురుషుడు, స్త్రీకి స్థిరత్వాన్ని ఇస్తుందని చెప్పారు. అయితే ఈ అధ్యయనంలో పెళ్లికాని వారి కంటే వివాహిత దంపతుల ఆరోగ్యం మెరుగ్గా ఉందని కనుగొన్నారు.

### డిప్రెషన్ లక్షణాలు

డిప్రెషన్ వస్తే కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయి. ఎక్కువ నిద్రపోతూ ఉంటారు లేదా పూర్తిగా నిద్రని తగ్గించేస్తారు. నిద్రమాత్రలు వేసుకుంటేనే వీరికి నిద్ర వస్తుంది. వారు అన్ని విషయాలపై ఆసక్తిని కోల్పోతారు. విచారంగా కూర్చుంటారు. ఖాళీగా ఉండి ఏ పనీ చేయడానికి ఇష్టపడరు. విపరీతంగా బరువు పెరుగుతారు లేదా తగ్గిపోతారు. ఉదయం నుంచి రాత్రి వరకు శక్తి లేనట్టు నీరసంగా ప్రవర్తిస్తారు. డిప్రెషన్ సమస్యను చాలా తేలికగా తీసుకుంటారు కానీ ఇది ఒక్కోసారి తీవ్రంగా మారుతుంది. అది మీ దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. దీన్ని తీవ్రమైన మూడ్ డిజార్డర్ గా కూడా చెప్పుకుంటారు. వీరికి ఆహారం, నిద్ర, ఆటపాటలపై ఎలాంటి ఆసక్తి ఉండదు. మనదేశంలో 14 శాతం మంది ప్రజలు డిప్రెషన్ తో బాధపడుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో 10 శాతం మందికి వెంటనే వైద్య సాయం అవసరం. మన జనాభాలో 20 శాతం ఏదో ఒక సందర్భంలో డిప్రెషన్ బారిన పడి తేరుకున్నవారేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. మనదేశంలో పది మంది డిప్రెషన్ బారిన పడితే వారిలో ఒకరికి మాత్రమే వైద్య సాయం అందుతోంది. దీన్ని బట్టి భారత్ మానసకి సమస్యలపై అవగాహన ఎంత అవసరమో అర్థమవుతోంది.



## కొనసాగుతున్న ఎఫ్‌పీఐల విక్రయాలు..

### నవంబర్‌లో రూ. 22,420 కోట్లు వెనక్కి



**న్యూఢిల్లీ:** దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల విక్రయాల పర్వం కొనసాగుతూనే ఉంది. దేశీయ కంపెనీల షేర్ల విలువలు భారీగా పెరిగాయనే ఆందోళనలు నెలకొనడం..

ఇదే సమయంలో చైనాలో షేర్ల విలువలు అందుబాటులో ఉండటంతో ఎఫ్‌పీఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నారు. నవంబర్‌లో ఇప్పటివరకు ఏకంగా రూ.22,420 కోట్లను మార్కెట్ నుంచి వెనక్కితీసుకున్నారు.

అక్టోబర్ నుంచి విక్రయాలకు దిగిన ఎఫ్ఐఐలు ఈ నెలలోనూ అదే బాటలో పయనిస్తున్నారు. గత నెలలో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అక్టోబర్ ప్రారంభం నుంచి పెద్ద ఎత్తున విక్రయాలకు దిగిన ఎఫ్ఐఐలు చైనా తీసుకున్న ఉద్దీపన చర్యల కారణంగా తమ అమ్మకాలను కొనసాగించారు.

## బోయింగ్ తొలగింపులు..

### 400మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్ నోటీసులు



**న్యూఢిల్లీ:** అమెరికాకు చెందిన ప్రముఖ విమాన తయారీ సంస్థ బోయింగ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అందులో భాగంగా తాజాగా 400 మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్ నోటీసులు జారీ చేసింది. కార్మికులు సమ్మె చేయడంతో వాటిల్లిన నష్టం పూడ్చుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది.

తీవ్రమైన ఆర్థిక ఒత్తిడులు, ఉత్పత్తి ఆలస్యం వేళ బోయింగ్ లేఆఫ్‌ల నిర్ణయం తీసుకుంది. ఏరోస్పేస్ లేబర్ యూనియన్‌లోని 438 మంది ఉద్యోగులకు లేఆఫ్ నోటీసులను అందించింది. వీరిలో 218 మంది ఇంజినీర్లు, సొసైటీ ఆఫ్ ప్రొఫెషనల్ ఇంజినీరింగ్ ఎంప్లాయీస్ ఇన్ ఏరోస్పేస్ యూనిట్‌లోని సభ్యులుకాగా.. మిగిలిన వారు టెక్నికల్ యూనిట్‌లో విధులు నిర్వర్తిస్తున్న వాళ్లు, సాంకేతికత నిపుణులు, విశ్లేషకులు ఉన్నారు. అయితే అర్హత కలిగిన ఉద్యోగులకు మూడు నెలల వరకు కెరీర్ ట్రాన్సిషన్ సేవలు, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు అందించనుంది.

సియాటెల్ ప్రాంతంలో 33 వేల మంది కార్మికులు కొన్ని వారాల పాటు సమ్మె చేశారు. దీంతో 737, 767, 777 జెట్‌ల ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మె కారణంగా మూడో త్రైమాసికంలో 5 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లిందని సంస్థ తెలిపింది. ఈ నష్టాలను పూడ్చుకొనేందుకు ఉద్యోగుల తొలగింపును మార్గంగా ఎంచుకుంది. రాబోయే రోజుల్లో మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగిస్తామని కంపెనీ ఇది వరకే పేర్కొంది. అందులో భాగంగానే గతవారంలోనే పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు పింక్ స్లిప్పులు జారీ చేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ధర పెరిగినా, తగ్గినా..

## భారత్‌లోనే బంగారం చీప్!



**న్యూఢిల్లీ:** ఒమన్, ఖతార్, సింగపూర్, యూఏఈ వంటి దేశాలతో పోలిస్తే.. భారతదేశంలో బంగారం ధరలు కొంత తక్కువగా ఉన్నాయని బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక పేర్కొంది. 2024 నవంబర్ 16 నాటికి భారతదేశంలో బంగారం ధరలు రూ.75,650 (24 క్యారెట్ల 10గ్రా), రూ.69,350 (22 క్యారెట్ల 10గ్రా)గా ఉన్నాయి. నవంబర్ 1వ తేదీ ధరలతో పోలిస్తే.. ప్రస్తుత ధరలు చాలా క్షీణించినట్లు తెలుస్తోంది.

యూఏఈలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,204. సింగపూర్‌లో రూ.76,805, ఖతార్‌లో రూ.76,293, ఒమన్‌లో రూ.75,763గా ఉంది. ఈ ధరలతో పోలిస్తే.. భారతదేశంలో బంగారం ధరలు కొంత తక్కువే అని స్పష్టంగా అర్థమవుతోంది.

#### భారత్‌లో బంగారం తగ్గుదలకు కారణం

మార్కెట్ విశ్లేషకుల ప్రకారం.. బంగారం ధర తగ్గడానికి కారణం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగియడం, ఇతర భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అని తెలుస్తోంది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గుదల కూడా గోల్డ్ రేటు తగ్గడానికి దోహదపడింది.

భారతదేశంలో బంగారం మీద పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ.. ఒమన్, ఖతార్, సింగపూర్, యుఏఈ వంటి దేశాల్లో మరింత ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఇది కూడా అక్కడ బంగారం ధరల పెరుగుదలకు కారణం అయింది.

## జొమాటో డెలివరీ సిబ్బందికి ఇన్వెస్టింగ్ పాఠాలు




**న్యూఢిల్లీ:** గిగ్ ఎకానమీ వర్కర్లలో మదుపు, ఆర్థికాంశాలపైన అవగాహన పెంచే దిశగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫాం జొమాటోతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వెల్లడించింది.

దీని ప్రకారం ప్రత్యేకంగా జొమాటో డెలివరీ పార్ట్‌నర్స్ కోసం రూపొందించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

ఇందులో పర్సనల్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్టింగ్‌కి సంబంధించి ప్రాథమిక అంశాలు ఉంటాయని ఎన్ఎస్ఈ తెలిపింది. పలు ప్రాంతీయ భాషల్లో బడ్జెటింగ్, పొదుపు, పెట్టుబడులు, బీమా మొదలైనవాటి గురించి వివరించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 2,000 మంది డెలివరీ పార్ట్‌నర్స్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగమైనట్లు వివరించింది. దేశవ్యాప్తంగా 50,000 మంది తాత్కాలిక వర్కర్లకు ఇది ప్రయోజనం చేకూర్చగలదని ఎన్ఎస్ఈ పేర్కొంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లు భారత్‌లోనే..



న్యూఢిల్లీ: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించి కీలక అప్‌డేట్స్ వస్తున్నాయి. జనవరిలో భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ వస్తుందని ఐసీసీ ప్రకటించింది. ఈ ట్రోఫీకి హోస్టింగ్‌తో సంబంధం లేదు.. పెద్ద టోర్నమెంట్‌లకు ముందు ఐసీసీ ఈ ట్రోఫీ పర్యటనను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ నుంచి భారత్‌కు రానుంది. ఈ విషయాన్ని ఐసీసీ అధికారికంగా ప్రకటించింది.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ట్రోఫీ టూర్ నవంబర్ 16 నుండి ప్రారంభమైందని.. 2025 జనవరి 26 వరకు కొనసాగుతుందని ఐసీసీ మీడియా ప్రకటనలో తెలిపింది. ఛాంపియన్స్ ట్రోఫీ చివరిగా భారత్‌కు రానుంది. ఈ ట్రోఫీ షెడ్యూల్ నవంబర్ 16 నుండి 25 వరకు పాకిస్తాన్‌లోని వివిధ నగరాల్లో జరుగుతుంది. ఆ తర్వాత నవంబర్ 26 నుండి 28 వరకు ఆఫ్ఘనిస్తాన్‌లో జరుగుతుంది. డిసెంబర్ 10 నుండి 13 వరకు బంగ్లాదేశ్‌లో ఉంటుంది. ఆ తర్వాత.. డిసెంబర్ 15 నుంచి 22 వరకు దక్షిణాఫ్రికాలో ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ జరగనుంది. దక్షిణాఫ్రికా తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పర్యటన ఆస్ట్రేలియాకు చేరుకుంటుంది. అక్కడ ట్రోఫీ డిసెంబర్ 25 నుండి జనవరి 5 వరకు దేశంలోని వివిధ నగరాలలో నిర్వహిస్తుంది. ఆ తర్వాత.. ట్రోఫీ జనవరి 6 నుండి 11 వరకు న్యూజిలాండ్‌లో ఉంటుంది. ఆపై ట్రోఫీ జనవరి 12 నుండి 14 వరకు ఇంగ్లాండ్‌కు వెళుతుంది. ఆ తర్వాత భారత్‌కు రానుంది. జనవరి 15 నుంచి 26 వరకు భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఆ తర్వాత ట్రోఫీ పాకిస్థాన్‌లో జరుగుతుంది. జనవరి 27న పాకిస్థాన్‌లో ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత టోర్నీకి మిగిలిన సన్నాహాలు ప్రారంభమవుతాయి. ఈ టోర్నీ ఫిబ్రవరి-మార్చిలో జరగాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు వస్తున్న రిపోర్టుల ప్రకారం ఈ టోర్నీని పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించనుంది. భారత్ మూడు లీగ్ మ్యాచ్‌లు.. ఒక సెమీ-ఫైనల్, ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లో ఆడనుంది.




## పెర్త్ టెస్టుకు గిల్ దూరం..

### ఆ ముగ్గురిలో ఒకరికి ఛాన్స్..?



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సన్నద్ధతలో భాగంగా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతూ గాయపడిన శుభ్‌మన్ గిల్ తొలి టెస్టుకు దూరమయ్యేలా ఉన్నాడు. ఫీల్డింగ్ చేస్తుడంగా బంతి తగిలి అతడి ఎడమ బొటనవేలు విరగడంతో అతడు కోలుకునేందుకు సమయం పట్టనుంది. దాంతో, కెప్టెన్ రోహిత్ శర్మ గౌర్హాజరీలో అతడిని ఓపెనర్‌గా పంపాలనుకున్న మేనేజ్‌మెంట్‌కు పెద్ద షాక్ తగిలింది. గత పర్యటనలో ఆసీస్ బౌలర్లును దీటుగా ఎదుర్కొన్న గిల్ జట్టుకు దూరమవ్వడం పెద్ద లోటే. ఈ నేపథ్యంలో అతడి స్థానంలో మరొకరిని ఆడించేందుకు కోచ్ గౌతం గంభీర్ సిద్ధమవుతున్నాడు. అందుకని నామమాత్రపు టెస్టులో ఆస్ట్రేలియా ఏపై రాణించిన ముగ్గురు కుర్రాళ్లను అక్కడే ఉండాల్సిందిగా బీసీసీఐ ఆదేశించింది.

#### ముగ్గురిలో ఒకరు

కంగారూ గడ్డపై 'భారత ఏ' జట్టు తరఫున చెలరేగి ఆడిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, దేవ్‌దత్ పడిక్కల్, సాయి సుదర్శన్‌లను ఆస్ట్రేలియలోనే ఉండిపోవాలని బీసీసీఐ చెప్పింది. దాంతో, గిల్ బదులు వీళ్లలో ఒకరు తుది జట్టులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ అదే జరిగితే త్రిమూర్తుల్లో ఒకరు టెస్టుల్లో అరంగేట్ర చేయం ఖాయం. అయితే.. గిల్ స్థానంలో గైక్వాడ్, పడిక్కల్, సాయిలలో ఒకరికి అవకాశం దక్కుతుందా? లేదా? అనే ఈ విషయమై బీసీసీఐగానీ, కోచ్ గౌతం గంభీర్‌గానీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

#### కోహ్లీ అర్ధ శతకం

ఇక భారత జట్టు సభ్యులతో జరుగుతున్న ప్రాక్టీస్ మ్యాచ్‌లోనే గాయపడిన కేఎల్ రాహుల్ మూడో రోజు యథావిధిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మాజీ సారథి విరాట్ కోహ్లీ భారీ షాట్లు ఆడి అర్ధ శతకం సాధించగా.. వికెట్ కీపర్ రిషభ్ పంత్, యువకెరటం ధ్రువ్ జురెల్‌లు తమ స్టయిల్లో రెచ్చిపోయారు.

## మెరిసిన హోప్, లెవిస్..

### విండీస్‌కు ఓదార్పు విజయం



**వెస్టిండీస్:** స్వదేశంలో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఎట్టకేలకు వెస్టిండీస్ గెలుపొందింది. వరుసగా మూడు మ్యాచుల్లో చిత్తుగా ఓడి సిరీస్ పోగొట్టున్న విండీస్ జట్టు శనివారం ఓదార్పు విజయంతో పరువు కాపాడుకుంది. సెయింట్ లూసియాలో ఇంగ్లండ్ నిర్దేశించిన 219 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68), షాయ్ హోప్(54)లు అర్ధ శతకాలతో మెరిశారు. దాంతో మరో ఓవర్ ఉండగానే కరీబియన్ జట్టు మ్యాచ్‌ను ముగించింది.

వన్డే సిరీస్‌లో దుమ్మురేపిన వెస్టిండీస్ తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్లో మాత్రం తడబడింది. వరుసగా మూడు మ్యాచుల్లో పరాజయంతో ఇంగ్లండ్‌కు సిరీస్ సమర్పించుకుంది. ఇక నాలుగో మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్ 218 పరుగులు కొట్టగా.. ఇక కరీబియన్ల పని అయిపోయినట్టే అనిపించింది.

కానీ, గత మ్యాచుల్లో విఫలమైన ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68), షాయ్ హోప్(54)లు 9.1 ఓవర్లలోనే 136 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. ఆ తర్వాత ఇంగ్లండ్ పట్టుబిగించినా కెప్టెన్ రొవ్‌మన్ పావెల్(38), ఆల్‌రౌండర్ షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(29 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చారు. ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిన విండీస్ సిరీస్‌లో బోణీ కొట్టింది.

#### దంచేసిన సాల్ట్, బెథెల్

హ్యాట్రిక్ విక్టరీలతో పొట్టి సిరీస్ గెలుపొందిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ఫిల్ సాల్ట్(55), విల్ జాక్స్(25)లు విండీస్ బౌలర్లను దంచేస్తూ 50 ప్లస్ భాగస్వామ్యం నిర్మించారు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ జోస్ బట్లర్(38), జాకబ్ బెథెల్(62)లు ధనాధన్ ఆడడంతో ఇంగ్లండ్ స్కోర్ పరుగులు పెట్టింది. ఆఖర్లో సామ్ కరన్(24 నాటౌట్) రెండు సిక్సర్లు బాదగా పర్యాటక జట్టు 5 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో గుడకేశ్ మోతీ మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు.

## నా ఒంట్లోని సగం రక్తం పోయింది..

### చావు అంచులదాకా వెళ్లిన: మైక్ టైసన్



**న్యూఢిల్లీ:** వరల్డ్ హెవీవెయిట్ మాజీ చాంపియన్ మైక్ టైసన్ అనూహ్యంగా ఓ కుర్రాడి చేతిలో ఓడిపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. బలశాలి అయిన టైసన్ వయసు పైబడడం వల్లనే చురుకుగా కదలేక బౌట్ చేజార్చుకున్నాడని విశ్లేషకులు అంటున్నారు. అయితే.. ఒకప్పుడు అరవీర భయంకర ఫైటర్లను చిత్తు చేసిన అతడు ఈసారి పంచ్ పవర్ చూపలేకపోయాడు. అందుకు కారణం ఏంటి? అనేది మాత్రం టైసన్‌కే తెలుసు.

జేక్ పాల్‌తో బౌట్ ఓడిన అనంతరం అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చావు అంచులదాకా వెళ్లొచ్చిన తను ఈస్థాయిలో పోరాడడం నిజంగా గొప్ప విషయమని, తాను గెలిచినట్టేనని టైసన్ అన్నాడు. షెడ్యూల్ ప్రకారం జూన్ 20వ తేదీనే టైసన్, పాల్ మధ్య బిగ్ ఫైట్ జరగాల్సింది. అయితే.. టైసన్ అల్సర్ కారణంగా అనారోగ్యానికి గురవ్వడంతో మ్యాచ్ వాయిదా పడింది. ఆ సమయంలో ఏం జరిగింది? అనేది చాలామందికి తెలియదు. జూన్‌లో తాను ఎదుర్కొన్న గడ్డు రోజుల గురించి టైసన్ చెబుతుంటూ కళ్లు చెమ్మగిల్లడం ఖాయం. 'మనం ఓడిపోయినా కూడా గెలిచే సందర్భాల్లో ఇది ఒకటి. గత రాత్రి బౌట్ చాలా గొప్పగా సాగింది. మరోసారి రింగ్‌లోకి దిగినందుకు నేను బాధ పడడం లేదు. నేను జూన్‌లోనే దాదాపు చచ్చిపోయానని అనుకున్నా. అప్పుడు నాకు ఎనమిదిసార్లు రక్తమార్పిడి చేశారు. ఆ సమయంలో నా ఒంట్లోని సగం రక్తం పోయింది. దెబ్బకు ఏకంగా 11 కిలోలు బరువు తగ్గాను. అయినా సరే అధైర్యపడలేదు. ఆరోగ్యంగా మారి పాల్‌తో ఫైట్ కోసం సిద్ధమయ్యాను. నేను మ్యాచ్ ఓడిపోయి ఉండొచ్చు. కానీ, నేను ఎదుర్కొన్న పరిస్థితులు, నా ఆరోగ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే నేను గెలిచాను' అని టైసన్ వెల్లడించాడు.

#### వేగంగా కదలలేక

సుమారు 19 ఏండ్ల తర్వాత బాక్సింగ్ రింగ్‌లో దిగిన టైసన్.. యూట్యూబర్ నుంచి బాక్సర్ అవతారమెత్తిన జేక్ పాల్ ధాటికి బిత్తరపోయాడు. రింగ్‌లో మునపటిలా వేగంగా కదలలేకపోయిన అతడు తన పంచ్ పవర్ చూపించలేక 8వ రౌండ్‌లోనే చేతులెత్తేశాడు. మాజీ చాంపియన్ అయిన టైసన్‌కు చిత్తు చేసిన పాల్ ఏకంగా రూ.338 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకున్నాడు.



# బలగం భామ గ్లామర్ ట్రీట్

తెలుగు చిత్ర పరిశ్రమలో బాలనటిగా నటనకు మంచి గుర్తింపు తెచ్చుకున్నవారిలో కావ్య కళ్యాణ్ రామ్ ఒకరు. ఇక రెండు పదుల వయసులోకి రాగానే అమ్మడు గ్లామర్ తో ఆకట్టుకుంటూ హీరోయిన్ గా బిజీ అవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న మిర్రర్ సెల్ఫీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఒక్కో ఫోటోలో ఒక్కో డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ, తన స్టైలిష్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంటోంది. 'గంగోత్రి'లో బాలనటిగా మొదలై, 'బలగం', 'మసూద' వంటి హిట్ చిత్రాలతో హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ఈ తాజా ఫోటోషూట్‌తో, ఫ్యాషన్ మరియు ఫిల్మ్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకమైన గుర్తింపును నిలబెట్టుకుంటోంది. నెటిజన్లు ఆమెకు లైక్స్, కామెంట్స్‌తో ప్రశంసలు కురిపిస్తున్నారు. రానున్న రోజుల్లో "ఇంకా ఎటువంటి లుక్స్‌లో కనిపిస్తుందో?" అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చెంఘీజ్ ఖాన్ గా అల్లు అర్జున్?
## త్రివిక్రమ్ తో చేయబోయే సినిమా ఇదేనా..



త్రివిక్రమ్.. అల్లు అర్జున్ త్వరలో కలిసి పనిచేయబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ పాన్ ఇండియా లెవెల్ లో భారీ బడ్జెట్ తో తెరకెక్కబోతున్నది. త్రివిక్రమ్ డైరెక్షన్ , స్క్రీన్ ప్లే, డైలాగులు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే కథ ఏమిటి? అన్నదే చాలా రోజులుగా సస్పెన్స్ గా మారింది. మైథలాజికల్ సబ్జెక్ట్ ను ఎంపిక చేయబోతున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అది ఏంటి అన్న డిస్కషన్ కూడా సాగాయి. అయితే తాజాగా వినిపిస్తున్న రూమర్స్ ప్రకారం.. మంగోల్ సామ్రాజ్య స్థాపకుడు చెంఘీజ్ ఖాన్ జీవితంలోని కొన్ని ఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతున్నట్టు సమాచారం. అందుకు సంబంధించి ప్రస్తుతం త్రివిక్రమ్ రీసెర్చ్ చేస్తున్నాడట. మంగోలియన్‌లను ఏకంచేసి, చాలా కష్టాలకు ఓర్చి ఎదిగి, వీరుడిగా నిలిచి, శతృవులతో ఆటుపోట్లకు గురై, చివరకు సార్వభౌముడిగా నిలిచినవాడు చెంఘీజ్ ఖాన్ జీవితం ఆధారంగా ఈ మూవీ తెరకెక్కబోతున్నట్టు సమాచారం. మరి ఇందుకు సంబంధించిన అధికారిక సమాచారం బయటకు రావాల్సి ఉంది.



# పార్టీ ఉంది పుష్ప
# పుష్ప 2 ట్రైలర్ రిలీజ్



పుష్ప 2 కోసం సినీ ప్రియులు ఎంతగా ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీకి క్రేజ్ ఏర్పడింది. ఇక తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్ ను విడుదల చేసింది. దీంతో అంచనాలు మరింత పెరిగిపోయాయి. రెండు నిమిషాల 48 సెకెండ్ల ఫైర్ బ్రాండ్ ట్రయిలర్ ను కట్ చేసి వదిలారు దర్శకుడు సుకుమార్. ష్ప తొలి భాగం ఫైర్ అయితే మలిభాగం వైల్డ్ ఫైర్. పుష్ప తొలిభాగం పార్టీ వుందా లేదా అన్న ప్రశ్నతో ముగిస్తే..పార్టీ పక్కాగా వుందనే సమాధానం ఇచ్చింది మలి భాగం.తొలిభాగం విపరీతమైన బ్లాక్ బస్టర్ అయింది. రెండో భాగం ప్లాన్ చేసినపుడు ఏ లెవెల్ లో వుండాలి. అలాంటి లెవెల్ లో కాదు..ఇంకా పై లెవెల్ లోనే వుంది. ట్రయిలర్ నిండా పుష్ప 2 లో వుండే భారీ యాక్షన్ సీన్లు, ఎమోషన్లు, చమక్కులు అన్నీ చోటు చేసుకున్నాయి. పుష్ప వన్ లో వున్న ఎంటర్ టైన్ మెంట్ మాత్రం కనిపించలేదు. బహుశా అది సినిమా లో చూడాల్సి వుంటుందేమో?. పుష్ప 2 ట్రైలర్ చూసిన ఫ్యాన్స్ ఉబ్బి తబ్బిబై పోతున్నారు. సుకుమార్ మార్క్ డైరెక్షన్ మీద వాళ్లకు నమ్మకం ఉంది. హరి ఈ సినిమా సక్సెస్ అవుతుందా? అన్నది వేచి చూడాలి.

# 2025 అక్టోబర్ 2న కాంతారా చాప్టర్ 1

కాంతారా సూపర్ హిట్ కావడంతో ఈ మూవీకి ప్రీక్వెల్ సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ 2న కాంతారా చాప్టర్ 1 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. 'కాంతార'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు రిషభ్ శెట్టి. 2022లో చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. రూ.16 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకోగా రూ.450 కోట్లు వసూలు చేసిందని అంచనా. ఈ చిత్రానికి గాను ఆయన ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ దీనిని నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషబ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో గత కొన్నాళ్లుగా కఠిన శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ గత కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎన్టీఆర్ కూడా స్పందించారు. రిషభ్ ప్లాన్ చేస్తే తాను తప్పకుండా యాక్ట్ చేస్తానని అన్నారు.



# నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వెడ్డింగ్ కార్డ్స్ వైరల్

హీరో నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల డిసెంబరు 4న వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియోస్ వేదికగా వివాహం జరగనున్నది. అయితే ఈ పెళ్లికి సంబంధించి ప్రస్తుతం వెడ్డింగ్ కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతోంది. తాజాగా వెడ్డింగ్ కార్డులకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివాహ ఆహ్వాన పత్రిక ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతున్నాయి. కేవలం పెళ్లి కార్డు మాత్రమే కాకుండా బుట్టలో చీర, పసుపు కుంకుమ, వెండి వస్తువు.. వీటన్నింటిని కలిపి పెళ్లికార్డుగా ఆహ్వానం అందించినట్లు వైరల్ అయిన ఫొటో చూస్తే అర్థమవుతోంది




# హృతిక్ కంటే ఎన్టీఆర్ బెస్ట్

యంగ్ హీరో విశ్వక్ సేన్ ఎన్టీఆర్ కి వీరాభిమాని అనే సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయాన్ని విశ్వక్ సేన్ చాలా సందర్భాలలో మీడియా ముందు చెప్పారు. అవకాశం దొరికిన ప్రతిసారి విశ్వక్ సేన్ ఎన్టీఆర్ పై తనకున్న అభిమానాన్ని మాటల్లో, చేతల్లో చూపిస్తున్నారు. ఇండియాలోనే అందరికంటే ఎన్టీఆర్ బెస్ట్ యాక్టర్ అంటూ విశ్వక్ గతంలో కితాబు ఇచ్చారు. 'దేవర' మూవీ రిలీజ్ సమయంలో విశ్వక్ సేన్ ట్వీట్స్ చేసి ఎన్టీఆర్ ఎలివేషన్ పై ప్రశంసలు కురిపించారు. ఇదిలా ఉంటే తాజాగా ఎన్టీఆర్ ని ఉద్దేశించి విశ్వక్ సేన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. 'దేవర' మూవీ 50 రోజుల సెలబ్రేషన్స్ లో విశ్వక్ సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హృతిక్ రోషన్ కూడా ఎన్టీఆర్ ని మ్యాచ్ చేయలేరని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబినేషన్ లో బాలీవుడ్ లో బిగ్గెస్ట్ మల్టీ స్టారర్ చిత్రంగా 'వార్ 2' తెరకెక్కుతోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ ఇద్దరు స్టార్స్ కి పెర్ఫార్మర్స్ గా మంచి పేరుంది. అలాగే మంచి డాన్సర్స్ కూడా. ఇద్దరికి మంచి ఫ్యాన్ బేస్ ఉంది. వార్ 2 షూటింగ్ జరుగుతోన్న ఈ సమయంలో హృతిక్ రోషన్ కూడా ఎన్టీఆర్ ని మ్యాచ్ చేయలేడంటూ విశ్వక్ సేన్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. అయితే దీని పైన విశ్వక్ సేన్ ఏమైనా క్లారిటీ ఇస్తాడా అనేది తెలియాల్సి ఉంది. ఎన్టీఆర్ బెస్ట్ పెర్ఫార్మర్ అనే విషయాన్ని కేవలం విశ్వక్ సేన్ మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు చెబుతారు. ఓ విధంగా చెప్పాలంటే ఎన్టీఆర్ సింగిల్ టేక్ యాక్టర్ అని ఇండస్ట్రీలో అందరి నోటి నుంచి రెగ్యులర్ గా వినిపిస్తూ ఉంటుంది. ఇదే విషయం విశ్వక్ సేన్ ఎన్టీఆర్ ని ప్రశంసించి ఉంటాడని తారక్ అభిమానులు అంటున్నారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.